# ఆక్సిడెంట్

## జి. వెంకటేశ్వర్లు

"కౌసల్యా సుప్రజారామా పూర్వాసంద్యా సుపరిచితమైన మా స్వప్న కంఠంలో వినవస్తోంది ఇక తప్పదని విసుగ్గా లేస్తూ బద్ధకంగా కళ్ళు తెరిచాను ఎదురుగా బ్రష్షూ పేస్టులతో శ్రీమతి ప్రత్యక్షం

లేవండి ఈరోజు శనివారం, ఇంకా మీతలంటు ఘట్టం ఒటుంది నాప్రాణానికి రవ్వంత వెటకారంగా అంది

మొత్తానికి బాత్రూమ్‌లో దూరి కార్యక్రమాలన్నీ జయప్రదం చేసి తప్పనిసరిగా దేముణ్ణి విష్ చేసి డైనింగ్ టేబిల్ వైపు షర్ట్ బటన్స్ పెట్టు కుంటూ నడిచాను

నామొహాన ఇన్ని దోశెలూ కాసింత చట్నీ పడేసి బాబుకి స్నానం చెయ్యించాలంటూ లోనికి వెళ్ళిపోయింది

దోశెలైతే నేమిరా ఇడ్లీలైతే నేమిరా? ఈ పాడు పొట్టకు దోశెలే వేద్దాముర! (ఎలాగూ వున్నవవే కాబట్టి) అంటూ ఓ చిన్న కూనిరాగంతో టిఫినాయణం కానిచ్చి ఇస్త్రీయిడ్ డ్రస్ వేస్కుని సైకిలెక్కాను.

ఎక్కణ్ణుంచో ఓ నల్లపిల్లి మ్యాఁవ్ అంటూ నాముందునుంచి పరిగెత్తుకుంటూ పోయింది– అబ్బే! మనకిలాంటివంటే అస్సలు నమ్మకం లేదని ఆత్మారాముడికి సర్ది చెప్పేసి ఆఫీస్ వైపుగా లాగించేసాను

★ ★ ★ ★ ★

సైకిల్ స్టాండ్‌లో సైకిల్‌ని పార్క్‌చేసి లోనికి అడుగుపెట్టేసరికి ఎదురుగా మెడికల్ కాలేజీ రాగింగ్ సీన్ టైపు దృశ్యంలా కన్పించింది ఓ నడి వయస్కుని చుట్టూ మా స్టాఫంతామూగి తెగ ప్రశ్నించేస్తున్నారు

నా రాకని గమనించిన ఎల్డీ సీ మూర్తి గారు రావోయ్! ఈయన రవిశంకరని అహహ ఆ సితార వాయించే ఆయనకాదు ఇవాళ్టినుంచీ మన ఇక్ష్వాకుల కాలం నాటి టైపు మిషన్‌మీద ఏబీసిడీ లు వాయించ బోయే ఆయన తన స్వబావ సిద్ధమైన ధోరణిలో చెప్పుకుపోతున్నారు

గ్లాడ్‌టూ మీట్‌యూ అంటూ సాచిన ఆచేతిలో చెయ్యివేసి సేమ్ టు యూ అంటూ కరచాలనం చేసి స్నేహపూర్వకంగా నవ్వాను

అన్నట్టు మా కిరణ్ గురించి చెప్పనే లేదుకదూ బలే వెర్సటైల్ పర్సనాలిటీ లెండి మాష్టర్ ఆఫ్ ఆల్ ట్రేడ్సని త్వరలోనే మీరు ఓ సర్టిఫికేటిచ్చేస్తారు ఇంకా మూర్తిగారు ఇంకా చెలరేగి పోవటం గమనించి

సుత్తి తగ్గించండిసార్ అంటూ ఆయన వైపు తిరిగి దణ్ణంపెట్టే బంగిమలో నిలబడేసరికి అంతా ఘొల్లుమన్నారు అయన కూడా శృతి కల్పారు

ఇంతలో రవిశంకర్ మీరు నాకేదైనా రూమ్ సంపాదించాలి నా సామానింకా తునిలోనే వుంది రూమ్ దొరికితే వెళ్ళి తెచ్చుకుంటాను' అర్థింపు ధోరణిలో నావైపు తిరిగి అన్నాడు

ఇలాంటివి మన మూర్తి'గారివల్లే సాధ్యం ఈ విశాఖలో ఈయనెరగని వారెవరూ వుండరు – అవునూ రూమంటున్నారేవిటీ? మీకింకా పెళ్ళి కాలేదా? అన్నానేను ఆత్రుతగా

సంవత్సరంన్నర క్రిందట ముక్కామల వద్ద జరిగిన ఓ బస్ ఆక్సిడెంట్‌లో నావైఫ్ ఓఏడాది బాబూ . నాకు దూరమైపోయారు గద్గధిక స్వరంతో రవిశంకర్'గారలాఅనేసరికి

ఇదంతా వింటూ ఏదో ఆలోచనలో వున్న నేను అప్రయత్నంగా ముక్కామల పేరు వినగానే కాళ్ళ క్రింద బాంబు ప్రేలినట్టు వులిక్కిపడి పైకి నా తత్తరపాటుని కనపడనివ్వకుండా యధాలాపంగా అడిగినట్టు

అవునండీ మదర్ సీరియస్సని టెలిగ్రాం రావడంతో తనర్జంటుగా బాబుతో కలసి వెళ్ళిపోయింది కాలవ ప్రక్కనే ఆక్సిడెంట్ జరగడంతోనూ కాలవ ఫుల్‌గా వుండటంతోనూ కనీసం శవాలు కూడా మిగల్లేదు వారంరోజుల తరువాత మా శ్రీమతి శవం దొరికిందిగాని బాబు జాడ మాత్రం లేదు ఆర్ద్రంగా వుందాయన స్వరం ఇంతలో మా బాస్ రంగ ప్రవేశం చెయ్యడంతో మా గోలకి తెర పడింది

రోజంతా మొద్దుబారినట్లే ఏ పని చెయ్యా బుద్ధి కావడంలేదు ఎక్కణ్ణుంచో తలనొప్పొటి' బయలుదేరింది పోనీ మా భయంకర్‌లో (మా క్యాంటీన్ ముద్దు పేర్లండి) కాఫీ తాగుదామ నుకొని మళ్ళీ కొరివితో సామెత గుర్తుకొచ్చి ఆ ప్రయత్నం విరమించుకొని బాస్ రూమ్ కెళ్ళి నాట్రబుల్ చెప్పుకొని మద్యాహ్నం లీవ్ కొట్టించి బయటకొచ్చి సైకిలెక్కేసాను

ఆలోచన్లు జ్ఞాపకాలు నామనస్సులో దోమల్లా ముసురుకుంటున్నాయి నామనస్సు గతంలోనికి జారిపోయింది సరిగ్గా సంవత్సరంన్నర క్రితం

ఆ రోజూ శనివారమే

నాసీట్‌లో కూర్చుని ఆఫీస్ ఫైళ్ళతో కుస్తీ పడుతుంటే రిఫరీ లా వచ్చాడు టెలిగ్రాంసార్ అంటూ ఘనత వహించిన పి అండ్ టి వారి ఉద్యోగి అతనిచ్చిన కాగితంపై సంతకంచేసి ఆత్రంగా అందుకొని ఆందోళనగా చించాను

ట్వెంటీ సెకండ్ మై మేరేజ్ స్టార్ట్‌మీ డియేట్లీ –కుమార్

హమ్మయ్య! అంటూ పెద్దగా నిశ్వసించి ఆ రోజే ఇరవై ఒకటి కావడంతో ఒక్కసారే వులిక్కిపడి బాస్ రూమ్‌కి ఆ కాగితంతోనే వెళ్ళి సోమవారం కూడ లీవ్ ఓకే చేయించుకుని ఇంటికి వెళ్ళి శ్రీమతితో

రేపు మా కుమార్ పెళ్ళట ఇప్పుడే టెలిగ్రా మొచ్చింది అన్నాను అదేంటీ శుభలేఖ పంపకుండా టెలిగ్రా వే విటండీ అంది బహుశా లవ్ మేరేజీయెమో , ఏ మూడోనెల వచ్చి వుంటుంది హడావుడిగా చేసేస్తున్నారేమో అన్నానేను "ఛీ అంటూ నవ్వింది స్వప్న

ఏది ఏమైనా వాడి పెళ్ళికి వెళ్ళకపోతే నాదుంప తెంచెయ్యడు నాకున్న బెస్ట్ ఫ్రెండ్స్‌లో తను ముఖ్యుడు కదా అంటూ వాచీవంక చూసి పదకొండున్నర కావటంతో నడవోయ్! నాల్గు మెతుకులు పడెయ్ పన్నెండున్నరకి వున్నట్టుంది అమలాపురం పోయే బస్సు అన్నాను

గబగబా భోంచేసి 'స్వప్నకి టాటాకొట్టి, నే నెక్కాల్సిన సిటీ బస్సో జీవితకాలం లేటని తెల్సుకనుక ఓ రిక్షా మాట్లాడుకొని, పావుగంటలో బస్టాండుకి చేరుకున్నాను

బస్టాండు మంచి రద్దీగావుంది ఎప్పటిలాగానే బోజనాల టైంలో వచ్చిన సిటీబస్‌లు ఒకటి ఒకటిగా బయటికి పోతున్నాయ్ నేను వేగంగా అమలాపురం బస్సులు ఆగే ఫ్లాట్‌ఫాం వైపు నడిచాను నాకాశ్చర్యం కలిగిస్తూ సమయానికి సరిగ్గా బస్ సిద్ధంగా వుంది వెనుకనుంచి పొగవస్తోంది అంటే స్టార్టయి పోయిం దన్న మాట ను కుంటూ లోపలి కెక్కే సరికి, నా కంగారేగాని డ్రైవరూ కండక్టరూ ఇంకా రాలేదు మొత్తానికి వెనకగా కా కిష్టమైన కిటికీ ప్రక్కసీట్‌లో

కూర్చున్నాను

నా ప్రక్క సీటాయన డ్రైవరూ కండక్టరూ కేంటీన్‌కి వెళ్ళుంటారండి అన్నాడు జనాంతికంగా

స్టార్ట్ చేసి మరీ వెళ్ళిపోయారు నష్టాలెందు కొస్తున్నాయంటారూ ఇంకొకాయన ముందు నుంచి విరుచుకు పడుతున్నాడు

కాస్సేపటికి కండక్టర్ వచ్చి వెనుకనుంచీ టికెట్స్ ఇస్తున్నాడు

అమలాపురం ఒకటివ్వండి అన్నాను తను నా దగ్గరకి రావడంతో అర్ధరూపాయి వుంటే ఇస్తారా అన్నాడు నేనిచ్చిన రూపాయిలు లెక్కపెట్టుకుంటూ

నా అర్ధ రూపాయికి రెక్కలొచ్చాయని అర్థం చేసుకుని, జేబు ఒకసారి తడిమి లేవండి' అనేసి వాడిచ్చిన రూపాయిలు లెక్కపెట్టుకోకుండానే టిక్కెట్స్‌తోపాటు జేబులో పెట్టేసుకున్నా నాకు తెల్సు ఓ అర్ధ రూపాయి తక్కువుంటుందని టికెట్స్ కొట్టేసి రయిట్ అన్నాడు ఇక డ్రైవర్‌గారు నెమ్మదిగా విజృంభించారు బస్ కదలడంతో రివ్వున చల్లగాలి కిటికీలోంచి లోనికి వచ్చి నన్ను ఆత్మీయంగా పరామర్శిస్తోంది కిటికీలోంచి నా కిష్టమైన ప్రకృతి దృశ్యాలు పంటపొలాలు చూస్తున్నాను మధ్యలో అనకాపల్లిలో ఆగింది కిటికీలోంచి ఓ బ్రిటానియా బిస్కట్ ప్యాకెట్ ఓ మిరాయి కిళ్ళీ కొనుక్కున్నాను

మళ్ళీ బస్ కదిలింది కిళ్ళీ కొద్దిగా నమిలి మిగతాదంతా బుగ్గన పడేసుకొని లాలాజలంతో ఆ కిళ్ళీ కలిసి గొంతులోకి వెళుతూంటే తీపీ వగరణ చల్లగా ఆ రుచి అద్భుతం జీవితంతో పోల్చవచ్చు ఈ కిళ్ళీని అనుకొన్నాను ఇంతలో తుని స్టేషన్ వచ్చింది సమయం 6 గంటలైంది నా ప్రక్క సీటాయన దిగిపోయాడు ఇంకా కొందరు దిగిపోయారు కాని ఒకే ఒక్క ఆడమనిషి ఆమె బాబుతో కలసి ఎక్కింది ఆమె టికెట్ తీసుకుని నేరుగా నా కవతల ఆడవాళ్ళు కూర్చునే సీట్‌లో కూర్చుంది బస్ మళ్ళీ కదిలింది ఆమె వంక ఓసారి చూసాను



ఓ ఇరవై మూడేళ్ళుండొచ్చు కోల మొహంతో సంస్కారం కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది విశాలమైన నుదురుపై ఓ చిన్నబొట్టుతో ముత్తైదువలా వుంది

ప్రయాణీకులు కొందరు నిద్రపోతున్నారు కాని కొందరు ఔత్సాహిక ప్రయాణీకులు రామారావు రెండోసారి అమెరికా ఒలింపిక్స్ చూద్దావనే వెళ్ళాడని, కాదని వాదించుకొంటున్నారు

"మి రెవరితో ఏకీభవిస్తారు కండక్టర్జీ!" అని అడిగితే బావుణ్ణనిపించింది

ప్రక్క సీటామె బాబు ఏడువు ప్రారంభించాడు ఒళ్ళో బాబుని పడుకోబెట్టుకొని సముదాయిస్తూ "గబ్బర్‌సింగ్ వస్తాడు పడుకోరా" అంటోంది. నేను చిన్నగా నవ్వాను ఆ మాటలు విని నేను నవ్వటం గమనించి ఆమె సిగ్గుతో తలవంచేసుకుంది. ఇంతలో కాకినాడొచ్చింది "భోజనాలు చేసేవాళ్ళు దిగొచ్చు" అని ఓ అధికార ప్రకటన గావించి ధిగిపోయారు కండక్టర్, డ్రైవర్. జనం దిగుతున్నారు శనివారం కావడంతో టిఫిన్‌కని నేనూ లేచాను. ఆమె "ఎక్స్క్యూజ్‌మీ . మీరేవనుకోకపోతే.. కొంచెం పాలు తెచ్చి పెట్టగలరా.... బాబు గుక్క పెట్టేస్తున్నాడు" అంది అర్థింపుగా "దానికేముంది, ఇలా ఇవ్వండి" అంటూ "సీసా తీసుకొని క్రిందికి దిగి టిఫిన్ కానిచ్చి, అరటిపళ్ళు కొని, పాలు పోయించుకొని లోపలికి వచ్చేసాను ఆమెకి పాలసీసా, అరటిపళ్ళు ఇవ్వబోతుంటే సీసా తీసుకొని "ప్లీజ్ వద్దండి ." అంది అరటిపళ్ళ వైపు చూస్తూ. "ఫరవాలేదు సిస్టర్ తీసుకోండి" అన్నాను. ఆ మాటతో ఆమె తీసుకుంది.

ప్రయాణీకులు ఒకరు ఒకరుగా రాసాగారు. ఇంతలో బస్ బయలు దేరింది లైట్ వెలుగులో బాబు నవ్వుతున్నాడు పాలు త్రాగి నేను చేతులు సాచాను. మీదికి దూకుతున్నాడు. మాకు పెళ్ళయి ఐదేళ్ళయినా పిల్లల్లేరని నిత్యం బాధ పడుతూ. మా పడగ్గదిని "అమూల్ రెప్రజంటేటివ్"

## ఆక్సిడెంట్

రూమ్‌లా మార్చేసిన మా స్వప్న గుర్తుకు వచ్చింది. బస్ కాలువ ప్రక్క నున్న రోడ్డమ్మించి వెళుతోంది. కాకినాడలో ఎవరో "షెడ్"లోని మెకానిక్‌లు వాళ్ళ సామానుతోనూ, బేరింగ్స్‌తోనూ ఎక్కారు. ఆ బేరింగ్సు. . అవీ పైన పెట్టెలు పెట్టేచోట పెట్టేరేమో. అవి కుదుపులకి కదిలి మీద పడతా యేమోనని ఫీలింగూ.. ఆ వింత శబ్దం

ఇంతలో ముక్కామల లాక్ వచ్చింది. అది ఓ 'వై' ఆకారపు జంక్షన్ లారీలన్నీ టీ, టిఫిన్సుకు అక్కడే ఆగుతాయి లారీలు కడుక్కోవడం, అవీ అక్కడే చేస్తారు చాలామంది ఇంతలో పైనుంచి ఓ లారీ వేగంగా వస్తోంది రోడ్ వైపు. రోడ్ ప్రక్కన ఓ లారీ ఆగి వుంది. ఏదో రిపేరు కోసమనుకుంటా అనుకోకుండా ఆ వేగంగా వచ్చిన లారీ కుడి వైపుకు త్రిప్పటంతో బస్‌ని గుద్దేశాడు అంతే మా బస్ కాలువలో పడిపోయింది. హాహాకారాలు ... గోల .. ఏడుపులు . బస్ తిరగబడి పోవడంతో ..'ఆమె' తలపై పైనున్న బేరింగ్ పడటంతో, ఆమెతో పాటు మరిద్దరూ ఆడవాళ్ళూ .. ఆమె మరణించారు.. . నా అదృష్టవశాత్తూ ... నేను మెలకువగా వుండటంతో తృటిలో బేరింగ్సు బారినుంచి రక్షింపబడ్డాను. కిటికీలోంచి నెమ్మదిగా బయటపడి రోడ్డెక్కాను. లారీ డ్రైవర్లు, టీ కొట్టువాళ్ళు. . అంతా వస్తున్నారు నా చేతిలో బాబు గుక్క పెట్టేస్తున్నాడు. నా మెదడు మొద్దుబారి పోయింది జనం శవాలుగా మారి కాలవలో కొట్టుకు పోతున్నారు నాకేం చెయ్యాలో పాలుపోవటం లేదు. చివరికి ఓ నిర్ణయానికొచ్చి, తిరిగి వైజాగ్ వెళ్ళే ఓ లారీ ఎక్కి బాబుని ఇంటికి తీసుకువచ్చి తలుపుతట్టాను. తలుపు తీసిన 'స్వప్న' – తలపైన చిన్నగాయం ... ఇంకా కొంచెం తడిగావున్న బట్టలూ.... చేతిలో బాబూ నన్ను చూసి కంగారు పడిపోతూ "ఏం జరిగిందండీ?" అంది. క్లుప్తంగా విషయం ముగించి... ఆ బాబుని పెంచుకోవడం ప్రారంభించాం.

★ ★ ★ ★ ★


"ఏం బాబూ బ్రతకాలని, లేదా?" ఎదురుగా రిక్షాతను బ్రేక్‌కొట్టి అంటున్నాడు సరిగ్గా రోడ్ మధ్యలో వున్నాను నా ఆలోచన్నలోంచి తేరుకొని" సారీ" అంటూ ఇంటివైపు సాగిపోయాను


ఇంటికెళ్ళి దిగాలుగా కూర్చున్న నన్నుచూసి స్వప్న "ఏమిటండీ", అలా అయిపోయారే? బాస్ ఏమైనా- అంది 'లేదు' అంటూ తనిచ్చిన కాఫీ త్రాగి 'విషయం' చెప్పాను 'ఆఁ' అని వుండిపోయింది తను

హా (?) బాబు 'మురళి' 'అమ్మా!" అని పిలవడంతో వాడు పడుకున్న గదికేసి వెళ్ళింది బాబుని హత్తుకొని ఏడుస్తున్నట్లుంది అనేక రకాలుగా ఆలోచిస్తూ... . వాచీవంక చూసి ఐదుగంటలు కావచ్చింది అనుకొని సైకిలెక్కి ఆఫీసుకి బయలు దేరాను. మా స్టాఫ్ ఒక్కొక్కరూ వెళ్ళిపోతున్నారు. 'రవి' ఏవో టైప్ చేస్తున్నాడు బయటికి పిలిచాను.

"ఒక్క నిమిషం! ఈ ఒక్కటీ ఆఖరిది " అని వేగంగా టైప్ చేస్తున్నాడు


కొత్తలో • అందరికీ ఇలా వుంటుందిలే అనుకొన్నాను కాస్సేపటికి 'రవి' వచ్చాడు. " ఈ రోజు భోజనానికి మా ఇంటికి రావాలి" అన్నాను ఏ ఉపోద్ఘాతమూ లేకుండానే "ఎందుకులెండి.... నే హోటల్‌కి పోతాను" అన్నాడు బిడియంగా "ఫరవాలేదు సైకిలెక్కండి" అని ఎక్కించుకొని ఇంటికి తీసుకు వచ్చి మా శ్రీమతికి పరిచయం చేసాను. నమస్కారలయ్యేక కాఫీ త్రాగుతూ కూర్చున్నాం



# ధర్మపథం

## క్రతువులను గురించి



మన పురాణేతిహాసాలను బట్టి చూస్తే క్రతువులకు – అంటే యాగాలకు ప్రాముఖ్యం ఉన్నట్టు తెలుస్తున్నది. విప్రులు, మహర్షులు, క్షత్రియులు యాగాలు చేసేవారు. ఏదో సంకల్పంతోనో, విధి అనే అభిప్రాయంతోనో మహర్షులు యాగాలు చేస్తే క్షత్రియులు తమ కీర్తి ప్రతిష్ఠలకోసం, ఇతర ప్రయోజనాల కోసం యాగాలు చేసేవారు. ఆ యాగాలలో పశు విశసనం – హింసాపరమైనది ఉన్నా, క్రతువు జరిగినన్నాళ్ళూ వచ్చిన వారందరికీ జాతి విచక్షణ లేకుండా అన్నదానం జరిగేది. లక్షలకొలదీ జనం తృప్తి చెంది, క్రతువును చూచి వెళ్ళేవారు.

యాగం చేసేవారు, అది పూర్తి అయేవరకూ ఇతరమైన పనులలో జోక్యం కలుగజేసుకోకుండా అక్కడనే దీక్షతో ఉండాలి. యాగం పయినే తప్ప మరిదేనిపైనీ మనస్సును, దృష్టిని పోనియ్యకూడదు.

ఇప్పుడు వెనుకటి యాగాలు లేవు. క్రతు, యాగ, యజ్ఞ శబ్దాలు యిప్పుడు నిరవధిక దీక్షాపరంగా వాడబడుతూ ఉన్నవి. సూత్ర యజ్ఞం, శ్రీరామ క్రతువు, గీతా యాగం మున్నగునవి ప్రసిద్ధమయినాయి.

గాంధీ మహాత్ముని వర్ధంతినాడు – జనవరి 30వ తేదీని దేశమంతటా సూత్ర యజ్ఞం జరుగుతుంది. అంటే – ఆనాడు తదేక దీక్షతో నూలు వడికి దారం తీయుట జరుగుతుంది. ఇది మహాత్మునికి అత్యంత ప్రియమైన కార్యం. అందువల్ల సర్వోదయ శాఖ వారు దీనిని ఆనాడు తప్పక నిర్వహిస్తారు.

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ జియ్యర్ స్వామివారు అష్టోత్తర శత శ్రీరామ క్రతువులు జరిపించారు. శ్రీరామ నవమి సందర్భంగా జరిగిన యీ క్రతువులలో శ్రీమద్రామాయణ పారాయణ, శ్రీరాముని తత్త్వాన్ని గురించిన ఉపన్యాసాలు శ్రీరామ భక్తి ప్రచారం మున్నగునవి ముఖ్యాలు.

గీతా యజ్ఞాలు తరచుగా జరుగుతూ ఉన్న సంగతి అందరికీ తెలుసును. ఆధ్యాత్మిక విషయాలలోనూ, వేదాంత విద్యలోనూ ప్రఖ్యాతులైన యోగులూ, యోగ శాస్త్రవేత్తలూ భగవద్గీతాంశాలను గురించి పెక్కు దినాలు ఉపన్యాసాలిచ్చి, జన సామాన్యంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని కలిగించడమే ఈ గీతా క్రతువుల ప్రధాన లక్ష్యం.

ఈవిధంగా ఇప్పుడు క్రతు వాచక శబ్దాలు వెనుకటి యాగాలను కాక దీక్షతో కూడిన కార్యకలాపాలను తెలుపుతున్నట్టు గ్రహించాలి.

–బులుసు వేంకట రమణయ్య

అవీ ఇవీ మాట్లాడాక డైరెక్టుగా 'విషయం'లోకి దిగిపోయి అంతా చెప్పేసి. "మీ బాబుని మీ కప్పగించడం నా నైతిక బాధ్యత కాని మా స్వప్నకి మా పెళ్ళైసుమారు ఏడేళ్ళు కావస్తున్నా పిల్లలు లేరు మా రూమ్ చూడండి ఏ వైపు చూచినా పసిపిల్లల నవ్వు మొహాలే కన్పిస్తాయి ఈ సంవత్సరన్నరకాలం 'మురళి'తో మే మేర్ప రుచుకొన్న బంధం చాలా బలమైనది (నాకన్నా నా 'స్వప్న' నెలా ఒదార్చాలో అర్థంకావట్లేదు" అన్నాను ఆఖరుగా. 'రవిశంకర్' చాలాసేపు ఆలోచించి చివరికి నోరు విప్పి "ఏడవకండి సిస్టర్! మీ బాబుని ఎవ్వరూ తీసుకెళ్ళరు" అన్నాడు మేం ఇద్దరం ఉలికిపడ్డాం మా చెవుల్ని నమ్మలేకపోతున్నాం మళ్ళీ తనే "నేను చాలా దురదృష్టవంతుణ్ణండి ఈ ఆక్సిడెంటయిన కొన్ని రోజులకి నాకంటూ మిగిలివున్న మా అమ్మగారు కూడా కాలంచేసారు ఇక నాకు నేనొక్కణ్ణే ఇప్పుడీ బాబుని తీసుకువెళ్తే. వీణ్ణి చూసుకొనే డెవరు? వీడికోసమని నేను మళ్ళీ పెళ్ళి చేసుకొన్నా ఆ వచ్చే ఆమెవల్ల మా బాబుకి సవతి పోరెదురవ్వొచ్చు పగలంతా ఆఫీస్‌లో వుండే నాకు బాబుని చూచుకోవాలంటే ట్రబులే పైగా వాళ్ళ నిప్పుడే మరవాలని ప్రయత్నిస్తున్నాను. అదీకాక మీరు వీడితో పెంచుకొన్న ఆత్మీయతాబంధాన్ని విడదీయలేను. ముఖ్యంగా మీ నిజాయితీ నన్నాకర్షించింది. మీవంటి మంచి దంపతులు నాకు పరిచయం కావడం, నా బాబు మీ వంటివారి చేతుల్లో పెరగడం నాకెంతో ఆనందంగా వుంది నాకు కోరిక కల్గినపుడల్లా వచ్చి చూచుకొంటాను నన్ను 'అంకుల్' గా పరిచయం చెయ్యండి" అంటూ దీర్ఘంగా మాట్లాడి నీరసంగా కుర్చీలో వెనక్కి వాలిపోయాడాయన

కాస్సేపటికి ఆయన తేరుకొన్నాక భోజనాలు కానిచ్చి బాబుతో కాస్సేపాడుకొని వెళ్ళడానికి లేచాడు

"మీ ఔదార్యం మా జీవితంలో మరువలేం" అన్నానాయన చేతుల్ని పట్టుకుంటూ

"అంకుల్‌కి టాటా! చెప్పమ్మా!" అంటూ టాటా చెప్పించింది మాస్వప్న మమ్మల్ని ఆనంద తరంగాల్లో ముంచేసి ఆయన నిష్క్రమించాడు విషాదంగా

"చేతిలోంచి లాక్కున్న బిస్కెట్ తనకు తిరిగొచ్చిన పాపలా" ఫీలవుతోంది మాశ్రీమతి

"వీడు నా బాబండీ!" అంటూ వాణ్ణి గుండె కత్తుకుంది

"వీడొచ్చాక నన్నస్సలు మరచిపోయావు" అంటూ తనను హత్తుకున్నాను □